www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 170 | బుధవారం | 16, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## తెలంగాణ పథకాలతో
# మోదీ ఉక్కిరి బిక్కిరి

- కులగణన మోదీకి మరణశాసనం
- వర్గీకరణ మోదీకి గుదిబండ
- మే 1 నుంచి జూన్ 2 వరకు నేనూ జనంలో ఉంటా
- మీరూ రేపటి నుంచి జనంలో ఉండాలి.
- బీజేపీ, బీఆరెస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం
- భూ భారతిని రైతులకు చేరవేయాలి
- సన్నబియ్యం పథకం ఒక అద్భుతం
- సన్న బియ్యం మన పథకం..మన పేటెంట్, మన బ్రాండ్
- సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .
- శంషాబాద్ నోవాటెల్ హెూటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం
- హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు,ఎమ్మెల్సీ లు ఎమ్మెల్యేలు,ఎంపీలు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమ స్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. సన్నబియ్యం పథకం ఒక అద్భుతం. ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకం.

భూ భారతిని రైతులకు చేరవేయాలి. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఆదర్శంగా నిలిచింది. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలి. దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి



తీసుకెళ్లాలి. కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించాం.

విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చాం.ఇది మన పారదర్శక పాలనకు నిదర్శనం. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం.

మిగతా 2లో..

# వరి ఉత్పత్తిలో
# తెలంగాణ అగ్రగామి

- 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి
- బియ్యం ఎగుమతి విధానంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒకరోజు సదస్సు.
- ముఖ్య అతిధిగా హాజరైన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారి ఫిలి ప్పయన్స్‌కు బియ్యం ఎగుమతి అవుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయంలో బియ్యం ఎగుమతి విధానం అన్న అంశంపై మంగళవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరు అయ్యారు.

ఆయన మాట్లాడుతూ .. దేశంలోనే వరి ఉత్పత్తిలో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రస్తుత 2025-26 సంవత్సరంలో రాష్ట్రంలో సుమారుగా 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందని ఇది ఒక రికార్డు అని చెప్పారు. ఈ ఘనత కు రైతుల కృషి తో పాటు, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ప్రకృతి సహకారం మరియు నూతన వరి రకాలు అందుబాటులో ఉండటం కారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతాంగాన్ని అభినందించారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందనీ..సన్న



రకాలకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు పోను, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం పోను, కేంద్ర నిలువల కోసం సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు లు పోగా ఇంకా సుమారు 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రాష్ట్రంలో మిగులు ఉంటుందని ఆయన అన్నారు. మిగులు ధాన్యం మార్కెట్

మిగతా 2లో..




ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల విలువైన చెక్కులను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు.

## బీసీ రిజర్వేషన్లు ,ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- ఈ అంశాన్ని తీసుకొని ప్రజల్లో పెద్ద ఎత్తున పార్టీ నేతలు కార్యక్రమాలు నిర్వహించాలి
- నోవాటెల్‌లో సీఎల్పీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): కుల గణన దాని తరువాత జరిగిన ప్రక్రియ సబ్ కమిటీ,బీసీ డెడికేటెడ్ కమిషన్ కేబినెట్ అప్రూవల్ సభలో యాక్ట్ 2,3 ద్వారా బీసీ లకు 42 శాతం స్థానిక సంస్థలు,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపడం జరిగింది. ఈనెల ఏప్రిల్ 8 న ఆమోదం పొందింది. గవర్నర్‌కి ధన్యవాదాలు



బీసీల రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళింది. ఇటీవల సుప్రీంకోర్టు కూడా రెండు నెలల్లో విషయాన్ని తేల్చాలని చెప్పింది. తప్పకుండా సాను కూలంగా తీర్పు వస్తుంది. శాసన సభలో బీసీల రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. కుల గణన సర్వే ప్రామాణికంగా సమాచారాన్ని లక్ష మంది ఉద్యోగుల ద్వారా చేయడం జరిగింది. న్యాయ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సమాచార సేకరణ జరిగింది. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బీసీ ల నాయకులు ,కుల సంఘాల నాయకులు ,ఉద్యోగ సంఘాల నాయకులు ,బీసీ మేధావులను పిలిచి చారిత్రాత్మక ప్రక్రియ 1931 స్వాతంత్ర్య ఉద్యమ తరువాత జరిగిన కుల సర్వే మళ్ళీ ఇప్పుడు మాత్రమే జరిగిందని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ అంశాన్ని సానుకూలంగా పార్టీ పరంగా ప్రజలంతా మన వైపు చూసేలా కార్యక్రమాలు నిర్వహించాలని శాసన సభ్యులు ,మండలి సభ్యులు , పార్లమెంట్ సభ్యులకు కోరడం జరిగింది. దేశంలోనే బీసీ ల రిజర్వేషన్లు ,ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది రాహుల్ గాంధీ దీనిని ప్రశంసించారు.




## జీసీసీలకు హబ్‌గా
# హైదరాబాద్

- 2030 నాటికి 200 మి.చ.అ. కమర్షియల్ స్పేస్
- అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం
- "సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ లో 2030 నాటికి 200 మిలియన్ చదరపు అడుగుల "గ్రేడ్ ఏ" కమర్షియల్ స్పేస్ ను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నానక్ రాంగూడలో యూఎస్ కు చెందిన సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ను ఆయన లాంఛనంగా

మిగతా 2లో..

## ఉపాధి కార్మికులకూ జీతాలివ్వకపోవడం సిగ్గుచేటు

- ఉపాధి హామీ కూలీల జీతాలను ఎవరి ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు?
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ఫైర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): మహాత్మా గాంధీ పేరుతో అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేలా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుం డటం సిగ్గుచేటు. ఉపాధి కూలీలు సహా, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఏపీఓలకు, సీఓలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం.చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి కూలీలు, సిబ్బంది ఆర్థికంగా ఇబ్బం దులు



పడుతుంటే, పస్తులతో కాలం వెల్లదీస్తుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. మంత్రులకు, అధికారులను కలిసి ఎన్నిసార్లు గోడు వెళ్లబోసుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకపోవడం సోకాల్డ్ ప్రజాపాలన వైఫల్యానికి నిదర్శనం. జీతాల

మిగతా 2లో..






అభాగ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి బాబు మోహన్, విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి బాబు మోహన్

# అభాగ్యులను చేరదీసి సేవలు చేయడం అభినందనీయం

**చౌటుప్పల్ పట్టణంలోని అమ్మానాన్న అనాధాల పుణ్యక్షేత్రంను సందర్శించిన హాస్యనటుడు, మాజీ మంత్రి బాబూమోహన్**

చౌటుప్పల్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): మతిస్థిమితం కోల్పోయి ఎవరూ పట్టించుకోక రోడ్ల వెంట, చెత్తకుప్పల వెంట తిరిగే అభాగ్యులను చేరదీసి అన్ని తానై సేవలందించడం చాలా అభినందనీయమని ప్రముఖ సినీ హాస్యనటుడు, మాజీ మంత్రి బాబూమోహన్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా నాన్న అనాథల పుణ్యక్షేత్రాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి, పవన్ బాబు మోహన్ ట్రస్ట్ ఇన్చార్జ్ రాజ్ కుమార్ తో కలిసి బాబు మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి వారికి ఘనస్వాగతం పలికారు. ఆశ్రమ ప్రాంగణంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి క్షేత్రాన్ని సందర్శించారు. శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హెూమం చేశారు. పుణ్య క్షేత్ర నిర్మాణానికి తన వంతుగా బాబు మోహన్ ఒక ఇటుకను అందజేశారు. అనంతరం అమ్మానాన్న అనాథాశ్రమంలో ఆశ్రయం పొందిన సుమారు 600 మంది అభాగ్యులను కలిసి వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. బాబూమోహన్ తన చేతుల మీదుగా అభాగ్యులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాబూమోహన్ మాట్లాడుతూ అనాథాశ్రమ నిర్వాహకులు ఒకవైపు మానవసేవ..మరోవైపు మాధవ సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవంతుడి సంకల్పం ఉంటేనే ఇలాంటి సేవ చేసే భాగ్యం కలుగుతుందని ఆయన తెలిపారు. మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులను చేరదీసి సేవలందించడం అంటే మాములు విషయం కాదన్నారు. రోడ్డు ప్రమాదంలో తన కొడుకు పవన్‌ను కోల్పోయిన బాధ తనను ఇంకా తొలిచివేస్తుందని బాబు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. యువత అమ్మా నాన్నలను, తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు.

అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చవద్దన్నారు. తన కుమారుడు పవన్ జ్ఞాపకార్థంగా పవన్ బాబూ మోహన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు. నిరుపేదలకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందించడమే తమ ట్రస్ట్ లక్ష్యం అన్నారు. స్కూలు ఫీజులు చెల్లించలేని నిరుపేద పిల్లలకు సహాయ పడడం, నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి చేయూతనందించడం వంటి సేవా కార్యక్రమాలను తమ ట్రస్టు ద్వారా నిర్వహించడం జరుగుతుందని బాబు మోహన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనాధాశ్రమం వ్యవస్థాపకుడు గట్టు శంకర్, శ్రావణి, శ్యామ్ రవి తదితరులు పాల్గొన్నారు.



అనాధలకు అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి బాబు మోహ



శివలింగానికి అభిషేకం చేస్తున్న మాజీ మంత్రి బాబు మోహన్




# సీఎం ప్రజావాణి చొరవ

- ఆర్టీసీలో చరిత్రాత్మక ఘట్టం
- 136 మందికి తిరిగి విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ యాజమాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి ప్రజావాణి చొరవతో, ఆర్టీసీ యాజమాన్యం అంగీకారంతో ఆర్టీసీ చరిత్రలో నూతన అధ్యయనానికి తెర లేచింది. ఆర్టీసీలో చరిత్రత్మాక ఘట్టం మంగళవారం ఆవిష్కృతమైంది. వివిధ కారణాలతో ఉద్యో గాల నుంచి తొలగించబడ్డ 136 మంది ఉద్యోగులకు ఆర్టీసీ యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకుంది. ఇందులో కండక్టర్స్, డ్రైవర్స్, మెకానిక్స్, సెక్యూరిటీ గార్డ్స్ వంటి వాళ్ళు ఉన్నారు. ఆర్టీసీలో ఉద్యోగాలు కోల్పోయిన దాదాపు 472 మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ తప్పులను క్షమించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం ప్రజావాణిలో ఇంచార్జ్ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలకు కొన్ని నెలల క్రితం విజ్ఞప్తి చేశారు.

చిన్నారెడ్డి, దివ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ ఉద్యోగుల అంశాన్ని తీసుకెళ్లారు.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ప్లీనరీ సమావేశ పోస్టర్ ఆవిష్కరణ

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్,ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్ 21వ తేదీ సికింద్రాబాద్ సీతాఫల్ మండి జి.హెచ్.ఎం.సి.ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క పోరాటపటిమను న్యాయమైన అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి చర్చిస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ దుగ్గాణి శ్యామల, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అందేకార్ బాబూలాల్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## పేరిణి నాట్య ఉచిత శిక్షణను సద్వినియోగించుకోవాలి

### - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ భాష, సంస్కృతిని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త



ఆధ్వర్యంలో పేరిణి నాట్యం 40 రోజుల నాట్య శిక్షణ శిభిరాల పోస్టర్‌ను ఎమ్మెల్యే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాష, సాంస్కృతిశాఖ పేరిణి నాట్యం 40 రోజుల నాట్యశిక్షణ శిభిరాలను హైదర్‌షాకోట్ జెడ్పీహెస్ ఎస్, ఎస్ఎంఎస్ఎం జెడ్పీహెచ్ ఎస్, కాళిమందిర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఆసక్తి కలిగిన వారు సద్వినియోగించుకోవాలని తెలిపారు..

## వీధిదీపాల సమస్యకు పరిష్కారం చూపిన విడం రమేష్

**మైలర్‌దేవ్‌పల్లి, 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో వీధి దీపాల సమస్యను మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడం రమేష్ పరిష్కరించారు. మంగళ వారం మైలార్దేవ్పల్లి డివిజన్ మార్కండే యనగర్ కాలనీలో వీధిదీపాలు రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా విడం రమేష్ మాట్లాడుతూ.. స్థానికంగా ఎదు రయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతానని వివరించారు.





## వెంకటేశ్వర్లు నియామకం పట్ల హర్షం

**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ (ఎస్.పి.సి.ఏ) సభ్యులుగా వర్రె వెంకటేశ్వర్లు నియామకంపై బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు శ్రీనివాస్ గౌడ్,విలేకరులతో మాట్లాడుతూ వెంకటేశ్వర్లు తన చిన్నతనం నుంచే ఉద్యమ లక్షణాలను అలవర్చుకొని గత 35 ఏళ్ల క్రితమే రాజకీయ ప్రస్తావన మొదలు పెట్టారని ఈ



క్రమంలో ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ లో రాష్ట్రస్థాయిలో పనిచేసి విద్యార్థి, యువజన సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. వెంకటేశ్వర్లు పోరాట స్ఫూర్తిని గుర్తించి 2013 సం..లో సమాచార హక్కు కమీషనర్‌గా అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నియమించారని వెంకటేశ్వర్లు ఆ బాధ్యతలలోమూడేళ్ల పాటు.సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. వెంకటేశ్వర్లు నిశ్శబ్దత నిజాయితీ గుర్తించి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా నియామకం చేయడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి స్వాగతిస్తుందని తెలిపారు. వెంకటేశ్వర్లు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య,, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, తన అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి వాళ్ళ పాలడుగు ప్రభావతి.

### కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** గత ఆరు సంవత్సరాలుగా నిరుపేదలకు వితంతు, వికలాంగుల, ఒంటరి స్త్రీలకు పెన్షన్ ఇవ్వడం లేదని దరఖాస్తు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు.

ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకిచిన వాగ్దానాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వలన సభ్యురాలు మరణించినట్లయితే ఆ భారం గ్రూప్



సభ్యులపైనే పడుతుందని అర్ధాంతరంగా గ్రూపులు నిలిచిపోతు న్నాయి అని తెలియజేశారు. ప్రభుత్వం మే ప్రతి మహి ళకు ఇన్సూరెన్స్ కట్టాలని తెలిపారు. అర్హులైన పేదలు గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని కనీసం చేర్పులు మార్పులకు కూడా అవకాశం లేదని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు సన్న బియ్యం అందాలంటే రేషన్ కార్డులు తప్పనిసరి అని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు 2500 ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ బుట్టల బుట్ట దాఖలు అయిందని విమర్శించారు. ప్రతి మహిళను లక్షాధికారిన చేస్తామన్న వాగ్దానం అమలు చేయాలని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరరు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, నిమ్మలా పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ భూతం అరుణ కుమారి తుమ్మలా పద్మ ఎస్.కెసుల్తానా, ఊర్మిళ, అరుణ ఇందిరా శశికల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులకూ జీతాలివ్వకపోవడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లింపుల విషయంలో సీఎం, మంత్రులు చెబుతున్న మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన ఉండటం లేదనడానికి ఇది మరో ఉదాహరణ.

జీతాలు పెండింగ్‌లో పెట్టి, రొటేషన్ చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి గారూ.. ఉపాధి హామీ కూలీల జీతాలను ఎవరి ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు? ఉపాధి పథకం ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో చెప్పి ఏడాదిన్నర కావస్తున్నది. అన్ని హామీలు వలె దీనికి దిక్కు లేకుండా పోయింది. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి కూలీలు, ఉద్యోగులకు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

## జీసీసీలకు హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ “గ్లోబల్ బిజినెస్ హబ్” గా మారిందని... అందుకు అనుగుణంగానే కమర్షియల్ స్పేస్ కు డిమాండ్ పెరిగిందన్నారు. ఢిల్లీ, చెన్నై లాంటి మెట్రో నగరాల్లో కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ తగ్గుతుంటే మన దగ్గర గతేడాది దేశంలోనే అత్యధికంగా 56 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదయ్యిందన్నారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్ ను వివిధ సంస్థలు లీజుకు తీసుకున్నాయన్నారు.

హైదరాబాద్ లో ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియంట్, సిగ్నా లాంటి అంతర్జాతీయ సంస్థలకు చెందిన 355 జీసీసీలుండగా... 3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయన్నారు. ఏడాది వ్యవధిలో 70 కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్ లో ప్రారంభమయ్యాయన్నారు.

హైదరాబాద్ ను జీసీసీలకు హబ్ గా మార్చడమే కాకుండా... వాటిని ఇన్నోవేషన్, ఆర్‌అండ్ డీ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ తదితర అంశాల్లో సేవలు అందించే గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వివరిం చారు. కొందరు కావాలనే పనిగట్టుకొని పెట్టుబడులు రాకుండా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయినా... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో ఎంతో మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని... వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. తమ జీసీసీని హైదరా బాద్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వేయి మంది ఐటీ, డేటా నిపుణులకు ఇక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తాయని... రెండు, మూడేళ్లలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు.

కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఎంటర్ప్రైజ్ టెక్నాలజీ, సెక్యూరిటీ మైకెల్, కాగ్నిజెంట్ ప్రెసిడెంట్ - అమెరికా సూర్య గుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు?

- పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు
- సర్కారుపై వ్యతిరేక ప్రచారం పెరిగింది
- సోషల్‌మీడియా వాడరా?
- పార్టీకి ఇబ్బంది కలిగిస్తే మీకే నష్టం
- హైదరాబాద్‌లోనే ఉంటే ఎలా?
- సీఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరికలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ నోవాటెల్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరా బాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు .



మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే, పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై.. సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు.

## బీసీ కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ నిశ్శబ్ద విప్లవాలు

- వీటి ఫలితాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- సీఎల్పీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్:** అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం.. కాంగ్రెస్ మంచిగా చేస్తుందని లబ్ధిదారులు అనుకుంటున్నారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైబడి ప్రభుత్వ ఉద్యోగాలు, 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం, సన్న ధాన్యంకు రూ. 500ల బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లెక్కలేనని చేస్తున్నాము. సంక్షేమం ఒక ఎత్తు అయితే.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత కొన్ని దశాబ్దాలుగా గొప్ప గొప్ప నాయకులే చేయలేకపోయారు మన ప్రభుత్వం ధీరోదాతంగా అందరికీ చెప్పి చేసింది. ఈ రెండు అంశాలు చేయాలని ఇప్పుడు దేశవ్యాప్తంగా డిమాండ్ మొదలవుతుంది ఎన్నికల ముందు మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదించాము. ఎస్సీ కుల వర్గీకరణ జరిగింది. దేశంలో కొద్దిమందికి ఇష్టం లేకపోయినా, భూసంస్కరణలు వంటి గొప్ప నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టింది. అందుకే ఈ దేశంలో సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ అధికారంలో కొనసాగింది. బీసీ కుల గణన, ఎఐ వర్గీకరణ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బి ఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలను మూట కట్టి మూలన పడేసే విషయాలు.. ఇవి వారి అస్తిత్వానికే ప్రమాదం కాబట్టి బీఆర్ఎస్, బిజెపి చేతులు కలిపి ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భావించి కంచ గచ్చిబౌలిలో ఏనుగులు, పులులు తిరుగుతున్నట్టు బిజెపి, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ని ఉపయోగించి కుట్రలు చేస్తున్నాయి. బీసీ కుల సర్వే మీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. ఏకంకండి, మాతో కలిసి రండి..

## తెలంగాణ పథకాలతో మోదీ ఉక్కిరి బిక్కిరి

(మొదటి పేజీ తరువాయి)

అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు. మనం తీసుకున్న గొప్ప నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ప్రతీ గ్రామం పర్యటించేలా కార్యాచరణ తీసుకోవాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకం అవడానికే సమయం కేటాయిస్తా. హెచ్ సీ యూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో ఒక అబద్ధపు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారు. బీజేపీ, బీఆరెస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మనం ఎంత మంచి చేసినా.. ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోండి. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారు. ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి,బిక్కిరి అవుతున్నాడు.

వర్గీకరణ మోదీకి గుదిబండగా మారింది. కులగణన మోదీకి మరణశాసనం రాయబోతోంది. దేశంలో తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయి. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి.సన్న బియ్యం మన పథకం..మన పేటెంట్,మన బ్రాండ్.

## సీఎం ప్రజావాణి చొరవ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా సెర్ప్ సీఈఓ, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య మెంబర్‌గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మెంబర్ కన్వీనర్ గా కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ ఆర్టీసీ ఉద్యోగుల విషయాన్ని పరిశీలించి తొలి విడతగా 136 ఉద్యోగులకు తిరిగి విధుల్లోకి తీడుకుంటూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 336 మంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వినేందుకు బ్యాచ్ వారీగా తేదీలను ఖారారు చేసి షెడ్యూల్ ప్రకటించారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళ వారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు చిన్నారెడ్డి, దివ్య సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి అన్వేషణలో భాగంగా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని ఫిలిప్పైన్స్ కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడాన్ని సదావకా శంగా తీసుకొని, ఆ ప్రభుత్వంతో నేరుగా అవగాహన ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన MTU-1010, ఐ. ఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని..వీటికి ఫిలిప్పీన్స్‌లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు. వరి సాగులో ఇటీవల రైతాంగంలో ఆదరణ పొందుతున్న వరి నేరుగా విత్తే పద్ధతి (DSR) రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం (AWD), తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. అదేవిధంగా ఎగుమతికి అనుకూలమైన వరి రకాలను ఉత్పత్తి చేయడానికి రైతులకు తగిన ప్రోత్సా హకాలు, ఎగుమతి దారులకు విధానపరమైన ప్రోత్సా హకాలు ఇస్తామని ఆయన ప్రకటించారు.

అధునాతన బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో ఆధునిక రైస్ మిల్లును వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగు మతి చేసుకునే దేశమేనని.. ఎన్నటికీ స్వయం సమృద్ధి సాధించే దేశం కాదు కాబట్టి ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్ గా గుర్తించి ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లయితే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరికినట్లేనని చెప్పారు.

అంతేకాకుండా, ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతి దారులకు సరఫరా చేసినట్లయితే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమా నంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్స హించే అవకాశం ఉంటుందని మంత్రికి సూచించారు.

అఖిలభారత రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బి కృష్ణారావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, అపెడా అధికారులు, రైతు నాయకులు, విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత మరియు ఇటీవల విశ్వవిద్యాలయం నియమించిన యుజిసి ప్రొఫె సర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ సమరేందు మహంతి ఎగుమతుల విధానం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణతో పాటు మోటివేషన్ క్లాసులు

**మైలర్‌దేవ్‌పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుండి 31వ తేదీ వరకు మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లోని బావన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రతి ఆదివారం మోటివేషన్ సెషన్లు కూడా ఉంటాయి. ఈ సందర్భంగా పాంప్లెట్లు అంగన్వాడీ టీచర్ అనిత, స్థానిక నాయకులు గోపాల్ నాయక్, రాజకుమార్ లకు అందజేశారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ నాయక్ మాట్లాడుతూ, "ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు మేలైన మార్గదర్శకాలు అవుతాయి. కంప్యూటర్ పరిజ్ఞానం ఈ యుగంలో ప్రతి ఒక్కరికి అవసరం. అలాంటి శిక్షణను అందించేందుకు ముందుకు వచ్చిన నవ యువ యూత్ క్లబ్‌కు నా అభినందనలు," అన్నారు.ఈ కార్యక్రమం లో హెల్పేర్ సంగీత తదితరులు పాల్గొన్నారు

## విద్యాహక్కు చట్టాన్ని రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయాలి : లింగంగౌడ్


**సికింద్రాబాద్ ఏప్రిల్ 15(వార్త వేదిక సూర్య):** విద్య హక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేట్ పాఠశాలల్లో బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యకు 25 శాతం సీట్లు కేటాయించేలా ఈ విద్యా సంవత్సరం నుంచే రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.



విద్యాహక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే నిబంధనలు ఉన్న కార్పొరేట్ మరియు ప్రైవేట్ సంస్థలు వాటిని అమలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల రెగ్యులేషన్ కమిటీ ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని అన్నారు ఫీజులు కూడా అడ్డగోలుగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేటు విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 15(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ గొల్లపుల్లయ్య బావి నల్లపోచమ్మ టెంపుల్ నందు నూతనంగా నిర్మించబోయే సిసి రోడ్ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న బస్తీ వాసులతో కలసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు అదేవిధంగా ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బెజ్జంకి రాజేష్, నరేష్, రవికాంత్, శ్రీధర్, కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 15(వార్త వేదిక సూర్య):**

దిల్ సుఖ్ నగర్ లోని మంగళవారం ఘనంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ దాసరి జయప్రకాష్, రంగారెడ్డి జిల్లా పురగిరి క్షత్రియ పెరికకుల సంఘ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బొలిశెట్టి సతీష్, అసోసియేట్ అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు (RV), బాల్తు శ్రీనివాస్, బొలిశెట్టి జానకిరాములు, రామినేని రవీందర్, బెక్కం వెంకట్, నట్టే కోటేశ్వరరావు, నల్లపూ రాజు, చిత్తలూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీగూడ, దుర్గా నగర్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన

### - సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశం

**మైలర్‌దేవ్‌పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన డివిజన్‌లోని ఆర్ జి కే లక్ష్మీగూడ మరియు దుర్గా నగర్ కాలనీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు పర్యటించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మరియు ఆర్ జి కే బ్లాక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్, అక్కడ దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజ్ మాన్యువల్ కవర్స్‌ను చూసి అధికారులపై మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చిన్న పైప్‌లైన్ మరమ్మత్తులు కూడా చేయకపోతే ఎలా అని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిన్న సమస్యలు పెద్దగా మారుతున్నాయని ఆయన హెచ్చరించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆయన ఆదేశించారు.

అంతేకాకుండా, దోమల బెడద మరియు మురుగు నీటి సమస్యలపై కార్పొరేటర్ స్పందించారు. ఎంటమాలజీ సిబ్బందితో మాట్లాడి దోమల



నివారణ చర్యలు చేపట్టాలని, మరుగు నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. చెత్తను వెంటనే తొలగించాలని శానిటేషన్ అధికారులకు సూచించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించవద్దని ఆయన స్పష్టం చేశారు.అదేవిదంగా ప్రజల సమస్యలను ఎప్పటి



కప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలోహెచ్ ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ రేణుక, జి హెచ్ ఎం సి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్ధన్, ఇతర స్థానిక నాయకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార లోపం నివారణకు కృషి

### ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం : సీడీపీఓ కవిత
### పోషణ విలువలు, తల్లి పాలపై అవగాహన
### గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక చొరవ
### మైలార్‌దేవ్‌పల్లిలో పోషణ్ పక్వాడాకు విశేష స్పందన

**మైలర్‌దేవ్‌పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య) :** గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శేర్లింగంపల్లి ప్రాజెక్ట్, మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లో పోషణ్ పక్వాడా (పోషణ పక్షం) విజయవంతంగా నిర్వహించబడింది. నేతాజీ నగర్ మరియు శ్రీరామ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి మరియు మమత ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీడీపీఓ కవిత మరియు సూపర్వైజర్ పద్మజ లబ్ధిదారులకు పోషణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదనపు ఆహారం యొక్క విశిష్టత, తల్లి పాల యొక్క ఆవశ్యకత మరియు రక్తహీనతను నివారించే మార్గాలపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కవిత మాట్లాడుతూ, "పౌష్టికాహార లోపం లేని గ్రామం మరియు సంపూర్ణ



ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా అంగన్‌వాడీ టీచర్లు సరైన పోషణ, పౌష్టికాహారం మరియు పరిశుభ్రమైన తాగునీటిపై ప్రజలకు



అవగాహన కల్పిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను లబ్ధిదారులు పూర్తిగా వినియోగించుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము" అని తెలిపారు. సూపర్వైజర్ శ్రీమతి పద్మజ మాట్లాడుతూ, "చిన్నారులు, కిశోర బాలికలు మరియు బాలింతలను పోషకాహార లోపం నుండి విముక్తులను చేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి పోషణ్ పక్వాడా ఎంతగానో ఉపయోగపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, హెల్పేర్ సిబ్బంది, గర్భిణులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

# "బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది" - కార్తీక్ రెడ్డి ధీమా

### వరంగల్ రజతోత్సవ సభ విజయవంతానికి బిఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం
### కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నాయకుల సమీక్ష సమావేశం ఘనవిజయం
### బిఆర్ఎస్ ప్రభుత్వమే రానుంది" కార్యకర్తల్లో కార్తీక్ రెడ్డి ఆత్మవిశ్వాసం
### పార్టీ విజయమే లక్ష్యం - కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్న నేతల ప్రతిజ్ఞ

**మైలర్‌దేవ్‌పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య) :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మరియు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ పి. కార్తీక్ రెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీ కార్యకర్తల నుంచి ఈ సమావేశానికి విశేష స్పందన లభించింది.

ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు హాజరయ్యే కార్యకర్తలు, ప్రజలకు కలగవచ్చే అసౌకర్యాల నివారణపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సభ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పి. కార్తీక్ రెడ్డి నాయకులకు సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు.



"రాజేంద్రనగర్ నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు హాజరై, సీఎం కెసిఆర్ ప్రసంగాన్ని వినాలి.

ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిది," అని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులను వదిలే ప్రసక్తే లేదని



ఆయన స్పష్టం చేశారు ఎన్నికలు ఎప్పుడొచ్చినా పి. కార్తీక్ రెడ్డిని రాజేంద్రనగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిపించడమే తమ లక్ష్యమని నాయకులు ఏకకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో ఎస్. వెంకటేష్, ఎన్. రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, లక్ష్మీరాజ్, అక్కం రఘు, బండ రాజేష్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మైసిరెడ్డి అరుణ్ ముదిరాజ్, శ్రీను, అప్ప రాజు, సురేష్, ఎల్. రాజు, సరిత, మహేష్, ఆర్. కుమార్, బాల్ రాజ్, బి. వెంకటేష్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, అశోక్ కుమార్, సోమ సందీప్, సునీల్, కిషోర్, భూదేవి, అరుణ రెడ్డి, పుష్పమ్మ, మమత, అనిల్, బొంబాయి రవి, సింహాద్రి, రిషి తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో
# సేవా భారతి కేంద్రంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు పంపిణి

**మైలర్ దేవ్ పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన భావన ఋషి కాలనీలో ఉన్న సేవా భారతీ కేంద్రంలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొని, విద్యార్థులకు అందజేశారు. కమిటీ ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి, దస బాలరాజ్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలంటే చిన్న సహాయాలు కూడా ప్రేరణగా మారతాయి. ఈ కార్యక్రమం ద్వారా వారికి స్వల్పంగా అయినా తోడ్పాటుగా నిలవాలని మా ఉద్దేశం" అని పేర్కొన్నారు. సేవా భారతీ పరివేశాక్ స్వప్న



మరియు నిర్వాహకులు లక్ష్మి మాట్లాడుతూ, "సేవా ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు.

విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సేవా భారతీ నిరంతరం ప్రజలతో కలసి పని చేస్తోంది. ఈ విధంగా విద్యార్థులకు అందించడం ఒక ఆత్మీయ కర్తవ్యంగా భావిస్తున్నాం" అన్నారు. ఆర్పీ గుర్రం తిరుపతమ్మ మాట్లాడుతూ, "ఈ చిన్న సహాయం వల్ల పిల్లల్లో ఆశ, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య మొదటి మెట్టు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ ఆదర్శంగా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు దశపతి రవి అద్దెట్ల నరేష్, సగ్గం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# 27న ఛలో వరంగల్

- **బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి**
- **బీఆర్ఎస్ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి**

**మొయినాబాద్,ఏప్రిల్15( వార్తా వేదిక సూర్య):** ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మొయినాబాద్ మండలం బాకారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ హయాంలో పదేళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా విసుగు చెందుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన అంటూ ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నా రని పేర్కొన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాపోయారు. కనీసం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుం



దని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం కోసం ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు మాజీ సీఎం కేసిఆర్ ముఖ్య అతిథిగా హాజర వుతున్నారని తెలిపారు. కావున బీ ఆర్ ఎస్ నాయ కులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదర్‌గూడలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం పునప్రారంభం

**గండిపేట్ (వార్త వేదిక సూర్య):** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని పునరుద్దరణ



కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ చెన్నై కేంద్రం అఖిల భారత సహ సంయోజన్ ధర్మ జాగారం ఏలే శ్యామ్‌కుమార్ హాజరైయ్యారు. గతంలో హైదర్‌గూడ గ్రామంలో పర్జలందరూ కలిసి 1973లో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. 52 ఏళ్ల తరువాత మళ్లీ ఈ విగ్రహాన్ని పునరుద్దరణ చేసి అధునాతన హంగులను దిగ్గి ప్రారంభించడం జరిగిందని నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రామేశ్వరరావు, ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, ఎం.నర్సింహ్మా, అశోక్, శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జయానంద్‌రెడ్డి, గంగిడి సురేందర్‌రెడ్డి, వనం శ్రీరాములు, బండారు నారాయణ, మ్యాడం మధుసుధన్, ఎన్.రమేష్, కాశీపతిగౌడ్, నరోత్తంరెడ్డి, పుల్లరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎస్.ధశరథ్, విజయ్, కె.కృష్ణ, వనం నర్సింహ్మా, యూత్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి**
**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ**

**మోత్కూరు, ఏప్రిల్ 14( వార్త వేదిక సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులమాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఆ మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో మిగతా స్థానాల్లో మంత్రులకు ఇంఛార్జులు బాధ్యతలు అప్పగిస్తే, భువనగిరి పార్లమెంట్ కు ఇంచార్జిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారని, జనాల్లో ఆయనకున్న మంచి పేరు, నిబద్ధత ఉన్న నాయకునిగా గుర్తించే అధిష్టానం ఇంచార్జి గా పెట్టిందని, మంత్రులు ఇంచార్జులుగా ఉన్న స్థానాలను గెలిపించుకోలేకపోయారని, కానీ 2 లక్షల పైగా ఓట్ల మెజార్టీతో భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించి రాజగోపాల్ రెడ్డి తన సత్తా ఏమిటో చూపించారన్నారు. ఎన్నికల బహిరంగ సభల్లో సైతం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామంటేనే కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేశారని తెలిపారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పార్టీ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు లేకున్నా రాజగోపాల్ రెడ్డి ఒక్కరే పార్టీ పక్షాన నిలబడి ఎమ్మెల్సీగా గెలిచి కష్టకాలంలో పార్టీని నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి అడ్డుపడడం సమంజసం కాదన్నారు. సుమారు 30 ఏళ్లు మంత్రిగా చేసిన జానారెడ్డికి ఆనాడు గుర్తుకు రానిది ఇప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుపడడం అన్యాయం అన్నారు. కార్యకర్తలకు, పార్టీకి రాజగోపాల్ రెడ్డి కొండంత అండ అని, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోయినా కోమటిరెడ్డి బ్రదర్స్ అన్ని విధాలుగా కార్యకర్తలకు పార్టీకి అండగా నిలుస్తున్నారని, కార్యకర్తలు నమ్మిన నాయకులకు మంత్రి పదవి ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇంత



బలంగా ఉందంటే కోమటిరెడ్డి బ్రదర్స్ కష్టం ఎంతో ఉందని, వారికి పదవులు ఇస్తే పార్టీకి, కార్యకర్తలకే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.. మాజీ మంత్రి జానారెడ్డి లాంటి నాయకులు రాజగోపాల్ రెడ్డికి వచ్చే మంత్రి పదవికి అడ్డుపడవద్దని, అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఆలస్యం చేయకుండా మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.
ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి. సమీర్, మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న,గడ్డం లక్ష్మయ్య,, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మెంట నగేష్,%చీూఖ×% మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్,, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ, మాజీ కురిమిల్ల ప్రమీల,, మంగమ్మ,,సోమ నర్సమ్మ, ఓబీసీ విభాగం మండల ఉపాధ్యక్షుడు కస్తూరి వీరసామి,, కందుకూరి మురళి,, మునీర్,, కురిమిళ్ళ రాములు,, జంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

**సిపిఎం మాజీ కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి**

**రామన్నపేట:ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** దేశ సమైక్యత, ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మంగళవారం సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యి మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం దేశంలో విచ్ఛిన్నకర పాలన కొనసాగిస్తుందని అన్నారు.గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని బిజిపియేతర ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రయత్నిస్తుందని, తమిళనాడు గవర్నరే దానికి నిదర్శనం అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న ట్రంప్ వ్యవహారం పట్ల ఎందుకు మోడీ ప్రభుత్వం మౌనంగా వ్యవహరిస్తుందన్నారు. భారత్ పై సుంకాలు విదిస్తూ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్రం పెట్టిన బడ్జెట్ లో పేదలకు ఒరిగిందేమిలేదని అన్నారు. వర్ఫ్ బోర్డు చట్టం తీసుకొచ్చి ఆర్.ఎస్.ఎస్ వ్యక్తిగత ఏజండాను అమలు చేస్తుందనారు. కేంద్ర




ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు.
యాదాద్రిభువనగిరి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై అధికార దృష్టి పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు. గత నెల జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఎం పోరుబాట కార్యక్రమంలో అనేక సమస్యలు వెలికితీసి ప్రభుత్వ అధికారులకు విన్నవించడం జరిగిందనారు.
కాలయాపన చేయకుండా రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంకై సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు బారీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గుంటుజు శ్రీనివాస చారి, జిల్లా కమిటి సభ్యులు ఎండీ పాషా, కోమటిరెడ్డి చంద్రరెడ్డి, అవ్వారు రమేశ్వరి, బొడ్డుపల్లి వెంకటేశం, మాయ కృష్ణ, సిరిపంగి స్వామి, బోలగాని జయరాములు, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, కోట రామచంద్రారెడ్డి, మద్దెల రాజయ్య, గోషిక కరుణాకర్, రాములమ్మ,దయ్యాల నర్సింహా, వనం ఉపేందర్, బలగూరి అంజయ్య,గణపతి రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాపోలు లింగస్వామికి ఉగాది పురస్కారం

**సుప్రీంకోర్టు 48వ మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**హైదరాబాద్, ఏప్రిల్15 (వార్తా వేదిక సూర్య):** తెలుగు జర్నలిస్ట్ల సంక్షేమ సంఘం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలను పలు విభాగలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్ట్లకు అవార్డుల ప్రదానం చేస్తుంది. (2024-2025) సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాభితాను టి జె ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు. ఈ సంవత్సరానికి గాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అర్హులైన పలువురు జర్నలిస్టుల 100 మంది పేర్లను ప్రకటించగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త రాపోలు లింగస్వామిని మనవీయ కోణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్ గా ఎంపిక అవ్వడం జరిగింది. విజయవాడ లో తుమ్మలపల్లి కలక్షేత్రంలో తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ) హాజరై నిర్వాహకులతో కలిసి రాపోలు లింగస్వామికి ఉగాది పురస్కారం, ప్రశంశ పత్రం, 5000 రివార్డు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విలువలరో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందన్నారు. అప్పట్లో తాను కూడా పాత్రికేయు రంగంలో పనిచేసిన అనుభవాలతో కూడిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాత్రికేయ రంగం పై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలల్లో విలువలతో కూడిన ఉత్తమ జర్నలిస్ట్లకు ఉగాది పురస్కారం తో సత్కరించిన తెలుగు జర్నలిస్ట్ల సంక్షేమ సంఘం భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని



ఆకాక్షించారు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన రాపోలు లింగస్వామి హైదరాబాద్ లో జర్నలిస్ట్ గా పని చేస్తూనే ఆర్ టి ఐ, సామజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన వంతు నిరంతరం కృషి కి ఫలితంగా గతంలో పలు అవార్డులు, ప్రముఖుల నుండి ప్రశంసలు, సమాజంలో తన కంటూ ఒక ప్రత్యేకత ను చాటుకుంటున్న రాపోలు లింగస్వామికి తాజాగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ జర్నలిస్ట్ల జాభితాలో మానవీయ కొణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్గా ఉగాది పురస్కారం ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ)చేతుల మీదుగా అందుకోవడం తో అతని సేవలను గుర్తు చేస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టు ఎస్.ఎన్ చారికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

**మోత్కూరు ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో (సామాజిక బాధ్యత- భద్రత విభాగంలో) ఉగాది ఉత్తమ పురస్కారం ( అవార్డు) మోత్కూరు చెందిన సీనియర్ జర్నలిస్టుగా ఎస్ .ఎన్. చారికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు మోత్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాఖ గ్రంథాలయంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ,జిల్లా అక్రిడేషన్ సభ్యులు ఎలిమినేటి జహంగీర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస చారి, గౌరవ అధ్యక్షులు డబ్బేటి సోంబాబు లు మాట్లాడుతూ దాదాపు 35 ఏళ్లుగా జర్నలిస్టుల వృత్తిలో అనేక ప్రజా సమస్యలను వెలికితీస్తూ. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. ప్రజా సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఎస్. ఎన్. చారి కి ఉభయ రాష్ట్రాల తెలుగు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్ లో మరిన్ని సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ఇలాంటి పురస్కారాలు అవార్డులతో మోత్కూరుకు మంచి పేరు తీసుక రావాలని కోరారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎస్. ఎన్. చారి మాట్లాడుతూ




తనపై ప్రేమతో సన్మానించిన తోటి జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాదెబోయిన నాగరాజు, ముశం శ్రీనివాస్, పోచం కన్నయ్య, బుంగపట్ల యాకయ్య, బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, బుర్ర శీను తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మోటకొండూరు(వార్తా వేధిక సూర్య):** ఆత్మకూర్ (యం) పీఏసిఎస్ ఆధ్వర్యంలో చాడ, ముత్తిరెడ్డి గూడెం, నాంచారిపేట గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పీఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్ ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు దళారులకు వడ్లను అమ్మకుండా పీ ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రాలలో అందరూ వడ్లు అమ్మకాలను చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నసన్న బియ్యానికి 500 బోనస్సు తీసుకోనీ లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మోటకొండూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ జయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఏఈఓ వెంకటేష్, అదేవిధంగా అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్వి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన శివరాత్రి విద్యాసాగర్

**నారాయణపురం ఏప్రిల్ 15(వార్తా వేదిక సూర్య):** ఏప్రిల్ 27 వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వేముల వాడ లక్ష్మీనరసింహ ఆలయ నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామం నుండి బయలుదేరిన బిఆర్ఎస్వి పాదయాత్రను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు మన్నె చిత్రసేనారెడ్డి, సిద్ధ గొని శ్రీను, బోయ శ్రీరామ్, నలప రాజు రమేష్, మహేందర్, ఫర్హాన్, పగిళ్ల శ్రీకాంత్, తరుణ్ నాయక్ పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కూరెళ్ల సురేష్

**అవార్డు అందజేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుకల రాజు**


**ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మహనీయుల జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుకల రాజు మాదిగ హక్కుల దండోరా ప్రెసిడెంట్ జున్ను కనకరాజు మాదిగ తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య మరియు మాదిగ హక్కుల దండోరా



తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ బట్టు రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రవీంద్రభారతి లో దళిత రత్న అవార్డు అందుకున్న బిఎస్పి ఆలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరెళ్ల సురేష్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.ఈ అవార్డు నాకు ఇవ్వడం చాలా సంతోషకరం మీరు ఇచ్చినటువంటి దళితరత్న అవార్డు ఎంతో ప్రాధాన్యం ఈ అవార్డు స్ఫూర్తితో దళితుల ప్రజల సమస్యలపై ఎల్లవేళలా ముందుండి పోరాడుతానని ఈ అవార్డు నాకు ఇవ్వడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామివారి సేవలో సంగీత దర్శకులు కోటి

**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంగళవారం సంగీత దర్శకులు సాలూరి కోటేశ్వరరావు (కోటి) దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధా నాలయ ముఖ



మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఈవో భాస్కర్ రావు స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రణీత్ కుమార్ చార్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 15/04/2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 20,61,795/-**

**శ్రీ స్వామి వారికి 530 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 26,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,14,474/- |
| కైంకర్యములు | - | 1,800/- |
| సుప్రభాతం. | - | 9,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 69,900/- |
| వ్రతాలు | - | 26,400/- |
| వాహన పూజలు | - | 7,900/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 15,500/- |
| పాతగుట్ట | - | 15,690/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,77,500/- |
| యాదఋషి నిలయం | - | 40,166/- |
| సువర్ణ పుష్పార్చన | - | 31,948/- |
| శివాలయం | - | 6,550/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 6,13,470/- |
| లాకర్స్ | - | 160/- |
| అన్నదానం | - | 38,443/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 6,92,572/- |
| ఇతరములు | - | 53,122/- |








## నేడు జరిగే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

**అధికారులు సకాలంలో హాజరు కావాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15(వార్త వేదిక):
నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే జిల్లా సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశమునకు సంబంధిత శాఖ అధికారులు సరైన జాబితా, పూర్తి సమాచారంతో రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం మినీ మీటింగ్ హాలులో జరిగే దిశ మీటింగ్ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతున్నందున కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరిగే పథకాల పై 2024-2025.(01.07.2024 నుండి 31.03.2025) ఆర్థిక సంవత్సరమునకు సంబందించిన పూర్తి సమాచారం తయారు చేసుకొని సమా వేశంకు సకాలంలో హాజరు కావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యెల్లంల సంజీవ రెడ్డి సహకారంతో బియ్యం అందజేత

మోటకొండూరు/వార్తా వేదిక సూర్య : మోటకొండూరు మండలంలో ఆరెగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం మరణించిన కొల్లూరి కమలమ్మ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మోటకొండూర్ మండల మాజీ అధ్యక్షులు ఎల్లంల



సంజీవరెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం బ్యాగును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్ ఉపాధ్యక్షులు చంద్రయ్య, ఎన్ ఎస్ యు ఐ మండల కార్యదర్శి కొల్లూరి హరిబాబు, మత్యశాక చైర్మన్ మారబోయిన శ్రీనివాస్, అంజయ్య. బాలకృష్ణ పేరబోయిన శంకర్,మల్లయ్య, పుల్లె మల్లయ్య, గాజుల ఎల్లయ్య ,నల్లమాసు అంజయ్య, గాదేగాని నర్సింహులు, బర్ల పరుశురాములు, తదితరులు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద నివారణపై అవగాహన ప్రజలకు కల్పిస్తున్న అగ్నిమాపక కేంద్రం అధికారులు

మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):
అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో... ప్రమాదం జరిగితే ఏలా ఎదుర్కొనలో ..ప్రమాద నివారణలపై మోత్కూరు అగ్ని



మాపక కేంద్రం ఎస్సై ఆర్. భీముడు నాయక్ మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది జితేందర్ , సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టెల బిక్షం (కృష్ణ) జన్మదిన వేడుకలు

నారాయణపురం ఏప్రిల్ 15(వార్తా వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో కట్టెల భిక్షం (కృష్ణ) జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎల్లప్పుడూ వాళ్ళ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు నాపై ఉండాలని కొమురెల్లి మల్లన్న దీవెనలు ఎప్పుడు నాపై ఉండాలని ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అదేవిధంగా తన స్నేహితులతో కేక్ కటింగ్ చేసి , ఇట్లు పంపిణీ, పండ్ల పంపిణీ, స్నేహితులతో తమ్ముడు కట్టెల ప్రకాష్, బోయ అనిల్ కుమార్ మీడియా రిపోర్టర్ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15(వార్త వేదిక):
ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి తాగునీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోవు మే, జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే 2 ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే పల్లె నిద్ర చేసి గ్రామాలలో తిరిగి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ పూరి గుడిసె, పై కప్పు సరిగ్గా లేని అర్హులైన నిరు పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించించారు. ఎటువంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్వహించాలని ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలోని కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు.

అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. అట్టి లబ్ధిదారుల జాబితా కమిటీ ఆమోదం తదుపరి సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ చేసి ఎల్ 1 ద్వారా ఆలేరు, భువనగిరి శాసన సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల



జాబితాను సంబంధిత ఇంచార్జ్ శాఖ మంత్రి అనుమతితో అందజేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్నారు.

ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిన ఈ యాక్ట్ ను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 నుండి 30 వరకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కర పత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సమావేశాలు నిర్వహించి, ప్రజల యొక్క భూ సమస్యలు

తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సిబ్బంది, అధికారులు భూభారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో, మున్సిపాలిటీ లలో దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింపజేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, ఎస్.ఈ అర్ డబుల్యు, మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్, జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి హితబోధ**

మోత్కూరు,ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా సైనికులే క్రియాశీలకపాత్ర పోషించారని అన్నారు. పార్టీ అభివృద్ధిపై పలు సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ

సన్న బియ్యం,, ఉచిత విద్యుత్తు, ,500 కు గ్యాస్ సిలిండర్,, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ,యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం, ఇలా పలు రకాల పథకాలను



ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, పనిచేసిన గారికి ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చేడే మహేందర్, మోత్కూరు,, అడ్డగూడూరు మండలాల సోషల్ మీడియా కో.. ఆర్డినేటర్లు పాలోజు శేఖరాచారి, , అనిఎఫ్, బాబర్, శివ, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, కన్నెబోయిన రాజశేఖర్ తో పాటు, పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాద వృత్తి మనుగడ ప్రమాదం

**- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

రామన్నపేట, ఏప్రిల్ 15(వార్తా వేదిక సూర్య):
కేంద్ర ప్రభుత్వం ఇటీవల న్యాయవాద చట్టం 1961నీ మార్పులు చేస్తూ కొత్త చట్టాన్ని రూపొందించడం, న్యాయవాదుల వృత్తి ప్రమాదకరంలో పడుతుందని అమెండ్మెంట్ పై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ముద్రించిన బుక్లెట్ ను రామన్నపేట బార్ సోసియేషన్ లో అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణారెడ్డి లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపాదించిన సవరణ బిల్లులో బార్ కౌన్సిల్ యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, విదేశీ లాయర్స్ను అనుమ తించడం జరిగిందని ఆయన విమర్శించారు. న్యాయవాదులతో క్రింది స్థాయిలో బార్ అసోసియేషన్లతొ ఎలాంటి చర్చ జరగకుండా బిల్లును ఏకపక్షంగా తీసుకురావడం ద్వారా బార్ కౌన్సిల్ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన అన్నారు ప్రతిపాదిత న్యాయవాద అమెండ్మెంట్ బిల్లును రద్దు చేసి పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్ కుమార్, జినకల సాయికుమార్, గడ్డం నర సింహ, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

**ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్**

మోత్కూరు ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):
బడి , ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారు. మంగళ వారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో ప్రభుత్వ పాఠశాల బలోపతానికై ప్రవేట్ పాఠశాలలు వద్దు పాఠశాలలు ముద్దు అని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని, వారే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతోపాటు మెరుగైన ఫలితాలు పొందుతున్నారని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మధ్యాహ్నం భోజనం, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దామోదర్ కోరారు. ప్రభుత్వ పాఠశాల ప్రవేశాలను కల్పించుటకు ప్రజా



ప్రతినిధులు, మేధావులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, ఏం.లింగమల్లు, జి.వెంక టేశ్వర్లు, బి.మల్లయ్య, పి.యాదయ్య,, కే కవిత, సిహెచ్ యాదయ్య, డి.తిరుపతి, కే .కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఐలయ్య సహకారంతో మోటకొండూరు అభివృద్ధి

**ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్**

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య: ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య చొరవతో మోటకొండూరు మండలంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని ఆలేరు మార్కెట్



కమిటీ వైస్ చైర్మెన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ అన్నారు .మోటకొండూరు మండల కేంద్రం నుండి మెడికుంటపల్లి వరకు సిడిఎఫ్ నిధులతో మట్టోరోడ్డులో మొరం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో మండలం అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య చొరవతో మండలంలో పేరుకుపోయి ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మోటకొండూరు టౌన్ ప్రెసిడెంట్ బుగ్గ కొమరయ్య ,మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చి రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ ఎలిమినేటి జంగా రెడ్డి, మండల నాయకులు పన్నాల దశరథ రెడ్డి, పన్నాల అనంత రెడ్డి, శంకర్ రెడ్డి ,రానువ జనార్ధన్ రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):
శంషాబాద్ లోని నోవాటేల్ హెూటల్లో మంగళవారం నాడు జరిగిన సీఎల్పీ సమావేశంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పాల్గొన్నారు. ఈ సమా వేశంలో ముఖ్యమంత్రిల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల లోకితీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు మంత్రులకు సూచించారు. ప్రధానంగా సన్నబియ్యం పథకం, భూభారతి పోర్టల్తో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై చర్చించినట్లు సామేల్ తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## తులసి నగర్‌లో గాంవ్ చలో బస్తీ చలో అభియాన్

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య)

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గాంవ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం 30 వ వార్డు తులసినగర్ 56 వ బూత్ లో బూతు అధ్యక్షుడు డబ్బికార్ రాజా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసోజు, యాదగిరచారి, గుండా నవీన్ కుమార్,బైరు సత్తయ్య గౌడ్, భాస్కర్, పులెమ్ల శ్యాం గౌడ్, లకడపురం వెంకన్న,సీహెచ్ మనోహర్,నోముల విజయ్,మేకల ఆనంద్,కొత్తపల్లి సురేష్,బాషాపక కిరణ్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవీవిరమణ పొందిన హెూమ్ గార్డ్‌ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 15,(వార్త వేదిక సూర్య):

జిల్లా పోలీస్ శాఖలో ఫింగర్ ప్రింట్ విభాగంలో హెూమ్ గార్డ్‌గా పనిచేస్తున్న యం.డి సలీం ని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో హెూమ్ గార్డ్‌గా 34 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం



అని అన్నారు.మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, హెూమ్ గార్డ్ ఆర్. ఐ శ్రీనివాస్, హెూమ్ గార్డ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):

దేవరకొండ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినాన్నీ పురస్కరించుకొని మాదిగ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. కోలాటాలు డబ్బులతో ర్యాలీ ఆది అంతం కనులవిందుగా సాగింది. నిర్వాహకులు మాట్లాడుతూ మాదిగలు ఐక్యతతో ఉంటూ రాబోయే రోజులలో రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని సూచించారు. ఎస్ సి వర్గీకరణకు సంబంధించిన పత్రాలను ప్రదర్శిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోట్టపాక మురళి కృష్ణ,పొట్ట మురళి,ఎర్ర కృష్ణ జాంబవ్,పొట్ట ఆనంద్.అందుగుల సైదులు. పేర్ల మహేష్, పి శ్రీరాములు, గాదె పాకు జగదీశ్వర్, నల్ల నరసింహ, సిహెచ్ ప్రశాంత్. కొమ్ము ఉదయ్, అంకూరి నరసింహ, హరి గోవర్ధన్ కిన్నెర హరికృష్ణ, చిత్రం ప్రదీప్,కంబాలపల్లి ఆనంద్, మద్ది మడుగు రామస్వామి, ముదిగొండ ఎల్లేష్,ఎం ఈ ఎఫ్ నాయకులుఏడి సత్యనారాయణ మరియు పులికంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## మనుస్మృతికి వ్యతిరేకంగా సామాజిక న్యాయంకై ఐక్యంగా పోరాడుదాం...

-ఐద్వా రాష్ట్ర ప్రధాన మల్లు లక్ష్మి కార్యదర్శి పిలుపు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):

స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన నేటికీ సమాజంలో వివక్షత, అంటరానితనం పెచ్చరిల్లుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన విధంగా సమాజంలో అందరూ వివక్షత లేని అంటరానితనం లేని సమాజంకై పోరాడదాం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక న్యాయ యాత్ర నిర్వహిస్తున్నట్టు అందులో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రానికి జాత చేరుకున్న సందర్భంగా



జరిగిన సభలో మాట్లాడారు నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి మతం పేరా కులం పేరా దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని మహిళలపై అనేక వివక్షత ప్రదర్శిస్తున్నారని అన్నారు నేటికీ రాష్ట్రంలో రెండు గ్లాసుల విధానం దేవాలయాల్లోకి రాని ఒక పోవడం కులాంతర వివాహితులపై దారుణమైన హత్యలపరంపరా కొనసాగుతుందని తెలియజేశారు. వివక్షత లేని సమాజంకై మత ఉన్మాదుల దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా ప్రజలు కలిసి రావాలని కోరారు. విద్యా వైద్యం ఉచితంగా పేదలందరికీ అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు ప్రభావతి,కోశాధికారి యం భారతి, ఆశలత, ఎండీ శభానా రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయిలీల, స్వరూప, జ్యోతి నల్గొండ జిల అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి కొండా అనురాధ జిట్టా సరోజ నిమ్మలా పద్మ బూతం అరుణకుమారి తుమ్మల పద్మ sk సుల్తానా ఊర్మిళ అరుణ ఇందిరా శశికళ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్

**చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీ.**

**ఆయా పథకాల అమలుపై లబ్ధిదారులతో ముఖాముఖి.**

**సంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్.**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం నల్గొండ జిల్లా, గిరిజన ప్రాంతమైన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జాతీయ ఆహార భద్రత చట్టం– 2013 అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషన్ ఒక చౌక ధర దుకాణాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ,హాస్టల్ ను తనిఖీ చేశారు.ఆయా ప్రభుత్వ సంస్థల తనిఖీ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల తనిఖీ సందర్భంగా విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలపట్ల శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. పాఠశాలల్లో పెరటి తోటలు పెంచాలని అన్నారు. ముందుగా కొండ మల్లేపల్లి పాల శీతలీకరణ కేంద్రంలోని విశ్రాంతి గృహం వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ అధికారులు కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

అనంతరం కమిషన్ మండల కేంద్రంలోని 3 వ నెంబర్ చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, రేషన్ సరుకుల సరఫరా గురించి ఆరా తీశారు. స్టాక్ ఎంత ఉందని? రికార్డ్స్ నిర్వహిస్తున్నారా? తూకం ఎలా ఇస్తున్నారు ?సన్న బియ్యం లో నూకలు ఏమైనా వస్తున్నాయా? బియ్యం బాగానే ఉన్నాయా? లబ్ధిదారులు సన్న బియ్యం పట్ల ఎలా స్పందిస్తున్నారని? కమిషన్ సభ్యులు డీలర్ కిషోర్ ను ప్రశ్నించారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేసేందుకు నోడల్ అధికారి, ఇతర అధికారుల పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారా? ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారా ?అని అడిగారు. తన దుకాణానికి 196 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతినెల కేటాయించడం జరుగుతుందని, అయితే దొడ్డు బియ్యం ఉన్నప్పుడు వాటిని పంపిణీ చేసేందుకు కనీసం 15 రోజులు పట్టేదని, కానీ సన్న బియ్యం వచ్చిన తర్వాత కేవలం 4 రోజుల్లోనే బియ్యం మొత్తం పంపిణీ పూర్తయిందని, సన్న బియ్యం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి నూకలు రావట్లేదని, మంచిగానే వస్తున్నాయని బాగానే ఉందని తెలిపారు. అక్కడే ఉన్న





సన్న బియ్యం లబ్ధిదారులు శ్రీనివాస్ తో కమిషన్ సభ్యులు ముఖాముఖి మాట్లాడారు. తాను ఈ నెల 24 కిలోల సన్న బియ్యం తీసుకున్నానని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, పాత బియ్యం లాగే సన్న బియ్యం ఉన్నాయని, ఇవే బియ్యం బయట 50 రూపాయలకు దొరుకుతున్నాయని, ఇలాంటి బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం పేదవాడికి చాలా సంతోషమని, బియ్యం పంపిణీ లో ఎలాంటి సమస్యలు లేదని ,డీలర్ సైతం ఎలాంటి ఇబ్బందులకు గురి చేయటం లేదని శ్రీనివాస్ కమిషన్ కు తెలియజేశారు . ఆ తర్వాత కమిషన్ కొండమల్లేపల్లి మండలం దోనియాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలతో ముఖాముఖి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని ?గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారని? ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం కోసం కేంద్రానికి వస్తున్నారా? ఎలాంటి పౌష్టికాహారాన్ని ఇస్తున్నారని ?గుడ్డు సైజు బాగుందా? పౌష్టికాహారం ఇక్కడే తింటున్నారా లేక ఇంటికి తీసుకెళ్తున్నారా? పాలు, గుడ్లు, అన్ని సక్రమంగా ఇచ్చారా? లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా? రోజు ఇస్తున్నారా? అని అడిగారు. ,కాగా ఈ కేంద్రంలో 14 మంది పిల్లలకు మంగళవారం 10 మంది హాజరయ్యారని, 6 గురు గర్భిణీ స్త్రీలకు గాను, ముగ్గురు హాజరయ్యారని, పాలు, గుడ్లు, పండ్లు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని, ప్రతిరోజు వీటిని పంపిణీ చేస్తున్నామని నిర్వాహకురాలు బుచ్చమ్మ తెలుపగా.. గర్భిణీ స్త్రీలతో కమిషన్ సభ్యులు మాట్లాడి నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పాలు, కందిపప్పు, తనిఖీ చేశారు.

చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఒక్కరికోసం పెద్ద పాల ప్యాకేట్ విప్పడం వల్ల పాలు వృధా కాకుండా చిన్న ప్యాకెట్లు ఇస్తే అందరికీ సరిపోయే విధంగా ఏర్పాటు చేయవచ్చని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పిల్లలతో బారు ముఖా ముఖి మాట్లాడి రైమ్ పాదించుకొన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు ఇబ్బందులు పడకుండా వారి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గర్భిణీ, బాలింతలు వారి సమస్యలను తీర్చేందుకే ఫుడ్ కమిషన్ ఉందని తెలిపారు. అనంతరం కమిషన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగదిని మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు .ఎంతమంది విద్యార్థులు ఉన్నారని? ఎంత వండుతున్నారని? రికార్డులు నిర్వహిస్తున్నారా? ఎన్ని కిలోలు వండారు? అని వంటవారిని అడిగారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, శారీరక శ్రమ ఉండే విధంగా ఆటలాడించాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే వారు ఏదైనా సాధించడానికి ఉంటుందని, శారీరక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, పాఠశాలలో బడి తోటను పెంచాలని, ఆహార భద్రత అధికారితో అప్పుడప్పుడు వంటలను తనిఖీ చేయించాలని సూచించారు. ఆ తర్వాత కమిషన్ సభ్యులు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలను తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్ ను, మధ్యాహ్నం భోజనం, వంట సరుకులు తనిఖీచేశారు. గుడ్లు సరిగా ఇస్తున్నారా? రికార్డులు నిర్వహిస్తున్నారా? అని అడిగారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,

డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్పి సీఈవో కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి, డీఈఓ బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తహసిల్దార్ అన్వర్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు కమిషన్ వెంట ఉన్నారు.

## జిల్లాలో ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం..

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):

పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, కౌమార బాలికలకు పౌష్టికాహార పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాలో ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ కు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం జిల్లాలోని కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ను నల్గొండ లోని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

అనంతరం జిల్లా కలెక్టర్ తో జరిగిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, దీనివల్ల వారికి పూర్తిగా ఆహార భద్రత అందుతున్నదని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్డు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, అంతేకాక తృణధాన్యాలతో లడ్డూలను ప్రత్యేకంగా తయారు చేయించి గర్భిణీ స్త్రీలు, కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు .దీంతోపాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యాన్ని వినియోగిస్తున్నామని, అంతేకాక రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సైతం సన్నబియ్యంతో వారికి భోజనాన్ని అందిస్తున్నామని ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

నల్గొండ జిల్లా లో ముఖ్యంగా దేవరకొండ ప్రాంతంలో మాత



శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల వాటిని తగ్గించేందుకుగాను ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేయడం జరిగిందని ,ఇందుకుగాను అక్కడి ప్రజలు మూఢనమ్మకాలను విడనాడి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవడం,పరీక్షలు చేయించుకోవడం, డాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఆరోగ్యంగా ఉండే పిల్లలు పుట్టేందుకు చర్యలు తీసుకోవడం, బిడ్డ పుట్టిన తర్వాత ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా తీసుకున్న చర్యల వల్ల శిశు మరణాల శాతాన్ని తగ్గించామని, మాతృమరణాలు లేకుండా చేశామని చెప్పారు. అలాగే దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వంద పడకలు ఉన్నప్పటికీ , ప్రతి రోజు 180 మంది వరకు ఓపి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని 200 పడకల స్థాయి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవలే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఉద్దేశించి పోషణ పక్షోత్సవాలలో భాగంగా పౌష్టికాహారం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల టీబి కేసులను తగ్గించడంలో పురోగతి ఉందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూలోని అంశాలకు తగ్గట్టుగానే భోజనం పెడుతున్నామని, పెంచిన డైట్ చార్జీల వల్ల భోజనం నాణ్యత పెరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మాట్లాడుతూ చౌక ధర దుకాణాలలో ఫిర్యాదులను తెలియజేసేందుకు ఫిర్యాదుల పెట్టను ఏర్పాటు చేయాలని, అలాగే నోడల్ అధికారుల నంబర్లను చౌక ధర దుకాణాలలో ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పెద్ద సైజు పాల ప్యాకెట్లు ఇస్తున్నారని, దీనివల్ల ఒకరి కోసం పాల ప్యాకెట్లు ఓపెన్ చేయటం వల్ల వృధా అవుతున్నాయని, అలా కాకుండా చిన్న పాల ప్యాకెట్లు సరఫరా చేసే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని, ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విష్ణు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం

**యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి.**

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 .(వార్త వేదిక సూర్య):

గ్రామ పోలీసు అధికారులు ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కలుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు.

మాడుగుల పల్లి మండల పరిధిలోని ఆగమోత్కూర్ గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామాల్లోకి కొత్తగా వచ్చే అనుమానువ ంనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓకి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు





ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. పోలీస్ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో గ్రామంలో ముగ్గురికి ఉపాధి అవకాశం కలిగినందుకు అభినందనలు తెలిపారు. ఇలాగే యువత గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల సిఐ పి.యం.డి ప్రసాద్,ఎస్ఐ కృష్ణయ్య, వీపీఓ సైది రెడ్డి,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## జీవో 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

**వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):

జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, వీఆర్ఏ జేఏసి రాష్ట్ర నాయకులు కె నగేష్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ఏవో మోతిలాల్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీఆర్ఏలంతా దళిత గిరిజన పేద వర్గాలని తరతరాలుగా ఈ వ్యవస్థలో ఉన్నారని అన్నారు.అనేకమంది పీజీలు డిగ్రీలు పూర్తి చేసి ఇప్పటికే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని



అన్నారు. వీఆర్ఏలు తమ పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్ రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది.వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ఒక కమిటీని వేసిన ప్రభుత్వం 13 నెలలు గడిచిన అతిగతి లేదని విమర్శించారు.61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాల వారసులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రెవెన్యూ మంత్రి భూ భారతి తెచ్చిన అనంతరం వీరిని పర్మినెంట్ చేస్తామని అన్నారని వెంటనే మాట నిలబెట్టుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధాకర్, వెంకన్న, మట్టయ్య, రామకృష్ణ, సుధాకర్, మట్టయ్య, మహబూబ్ అలీ, అంజి తదితరులు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**
భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభకు బీరకాయల మల్లేష్, చేరాల లింగయ్య,పబ్బల శ్రీరాములు అధ్యక్షా వర్గంగా వ్యవహరించారు. ముందుగా మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం పల్లా దేవేందర్ రెడ్డి మహా సభను ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి




వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ నెల 21,22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేనీ సమరశీల



పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగాలని అన్నారు. ఈ మహాసభ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏ ఐ టి యూ సీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళేం కృష్ణ, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు బీరకాయల మల్లేష్, గానబోయిన వెంకటేష్, గోపగాని రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం కొల్లూరి మల్లేష్, బోళ్ల శ్రీనివాస్, బోట్ల జహంగీర్, బోట్ల శ్రీను, వంగపల్లి నర్సింహా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చేరాల లింగయ్య, పబ్బల రాజు, ముక్కెర్ల కొమురయ్య, కందుకూరి దుర్యోధన్, తదితరులు పాల్గొన్నారు.




## స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్

### రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల నిరసన

**మైలర్‌దేవ్‌పల్లి 15 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు సోమవారం ఉదయం నిరసన తెలిపారు. పాత పద్ధతే కొనసాగించాలని, ప్రస్తుతం అమలవుతున్న స్లాట్ విధానం వల్ల వారికి తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని వారు తెలిపారు. డాక్యుమెంట్ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పాల్గొన్న వారు,




ప్రభుత్వ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్లాట్ విధానం వల్ల ప్రజలు, రైటర్లకు మధ్య నేరుగా పనిచేసే అవకాశం తగ్గిపోతోందని, ఇది తాము చేస్తున్న సేవలపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతివారం గురువారం మరియు శనివారాల్లో తమ ఆఫీసులను మూసివేస్తామని వారు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. నర్సింహులు గౌడ్, యాదగిరి, జీవం రెడ్డి, శర్మ, రఫీ, క్రాంతి కుమార్, ఖదీర్, రమేష్, సాయి నాథ్, పవన్, అస్లాం, ప్రభాకర్ రెడ్డి, బలరాం, జుబైర్, కస్యం మల్లేష్, శ్యామ్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఫ్యాన్సీ నెంబర్లకు లక్షలు వెచ్చించిన వాహనదారులు

### రూ.12.49 లక్షలకు పలికిన ఫ్యాన్సీ నెంబర్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్ లను పొందేందుకు వాహనదారులు లక్షలు వెచ్చించినట్లు డిప్యూటీ రవాణా శాఖ అధికారి సదానందం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్టీఏ వాహనాల ఫ్యాన్సీ నెంబర్ తీసుకోవడంలో భాగంగా ఏకంగా రూ.12.49 లక్షలకు కాంగురెంట్ డెవలపర్స్ పొంది రికార్డు సృష్టించారు. రుద్రా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ రూ.8.50 లక్షలు, ఫియుజి సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1.77 లక్షలు, ముంగి జ్యోతి రూ.2.81 లక్షలు, మారబోయిన మహేష్ కుమార్ రూ.1.99 లక్షలు, గుర్రం మిథున్ రెడ్డి రూ.1.32 లక్షలకు దక్కించుకున్నారన్నారు.

## బీఆర్ఎస్ రజోత్సతవ వేడుకలను విజయవంతం చేయాలి

### బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్


**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27 న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్లాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. మంగళవారం



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు మార్గదర్శకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడు యాదవ్, ఆర్గనైజషన్ సెక్రటరీ గంగని రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుధాకర్ గౌడ్, వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్, మహేందర్, గోవర్ధన్, పెంటయ్య, ఇంతియాజ్, సందీప్, యాదగిరి, ఉదయ్, హరి, మాధవి, మల్లేశ్వరి, జ్యోతి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డును అందుకున్న కాల్వ రమేష్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ అన్నారు. తనకు దళిత రత్న అవార్డును అంబేద్కర్ జయంతి రోజున ఇవ్వడం సంతోషంగా ఉందని వివరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే




దళిత రత్న అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. ఈ మేరకు రవీంద్ర భారతిలో కాల్వ రమేష్ కు దళిత రత్న అవార్డును అందించారు. ఈ మేరకు కాల్వ రమేష్ మాట్లాడుతూ.. తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.




## పోటి పరీక్షల కోసం విద్యార్థులకు దివీస్ ఆర్థిక సహకారం

**చౌటుప్పల్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని బాలికల గురుకుల కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు హెూటల్ పరీక్షలకు సిద్ధం కావడానికి అవసరమైన మెటీరియల్ కొనుగోలు కోసం, శిక్షణ ఇచ్చే లెక్చరర్ల వేతనాల కోసం స్థానిక దివిస్ పరిశ్రమ యాజమాన్యం మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజినమ్మ రూ.2.40 లక్షల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రైవేటు కళాశాల విద్యార్థు లకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చదవడం కోసం దివిస్ యాజమాన్యం తమ వంతు సహకారం అందిస్తుందని, విద్యాభివృద్ధి కోసం సహకరిస్తున్న దివిస్ యాజమాన్యానికి ప్రిన్సిపాల్ సరోజినమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివిస్ అధికారులు బి గోపి, ఎస్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు తరలిరావాలి

### పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
బీఆర్ఎస్ పార్టీ విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు. ఈ మేరకు పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ సంబరాల దినోత్సవం జరుపుకునే విషయంపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి నిర్దేశం మేరకు మంగళవారం రోజున ఛలో వరంగల్ పేరిట కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు కార్తీక్ రెడ్డి దశా దిశా నిర్దేశాల మేరకు పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు అందరూ కలసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏప్రిల్ 27 న నెక్నాంపూర్ కూడలిలో అలాగే పుపాలగూడ ఎల్ఐసి కూడలిలో, మణికొండ పరిధిలోని పాత ఆంధ్ర బ్యాంకు కూడలిలో, మర్రిచెట్టు కూడలిలో మొత్తంగా 4 చోట్ల పెద్ద ఎత్తున పార్టీ జెండా కార్యక్రమం జరుపుకొని అనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లుగడ్డకు వెళ్లనున్నట్లు వివరించారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుండి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్క గులాబీదళ సైనికుడు కలసికట్టుగా పెద్ద సంఖ్యలో కదం కదం తొక్కుతూ తరలివెళ్లడానికి కృత నిశ్చయంతో ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, బొమ్మ ఉపేందర్ రెడ్డి, అందే లక్ష్మణరావు,సంఘం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, సుమనలిని, బొడ్డు శ్రీధర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామకంఠాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

**మొయినాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):**
గ్రామ కంఠాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన ఘటన మండలంలోని చిలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు గ్రామంలో గతంలో గ్రామకంఠం స్థలంలో ఎంపీ లాండ్స్ ద్వారా వేసిన సిసి రోడ్డును కబ్జా చేసి చర్చి నిర్మాణం చేసుకున్నారు. అదేవిధంగా ఎంపీటీసీ ఫండ్స్ నుండి





250.000 వేచించి గ్రామ కంఠంలోని గుంతని పూడ్చడం జరిగింది. ఇటీవల కాలంలో సదరు గ్రామకంఠం స్థలంలో ఒక మతానికి సంబంధించిన సిలువ నిర్మాణం చేస్తున్నారు. దీనిని గమనించిన గ్రామస్తులు మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

అంతేకాకుండా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో గ్రామకంఠం పేరుతో ఉన్న భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూములను గ్రామ కంఠానికి సంబంధించిన భూములను ఎంతటి వారైనా కబ్జా చేస్తే ఊరుకునేది లేదని. వారిపై ప్రభుత్వమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ప్రజలు ఉన్నారు.



## తుర్కపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**తుర్కపల్లి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గందమళ్ళ మరియు ఇంద్రనగర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రతి గల్లీ ప్రతి వాడలో గాంధీగారి,అంబెద్కర్ గారి చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజలందరికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎలుగాల వెంకటేష్ ,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు,మార్కెట్ కమిటీ పట్టు నాయక్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డోంకేనా వెంకటేష్,మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారామ్ నాయక్, బొత్త రాములు,దేవరుపల ఐలయ్య,బీసీ సెల్ చైర్మన్ రామగోని వెంకటేష్, గ్రామ శాఖ ఎల్లేష్, కనకయ్య, సప కిష్టయ్య,ధనజయ్య,శ్రీశైలం, తిరుపతి,బాలరాజ్,మోతుకూపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా ఎనిమిదో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణ వైద్యుల్ని ప్రభుత్వం గుర్తించాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్, సీనియర్ గ్రామీణ వైద్యులు ఆకుల దేవయ్య, కృష్ణ, శివయ్య, నాగేష్ ,నరేష్ సిల్వేరు రవి, మహేష్, సత్యం, ఎల్లేష్, బాలచందర్, లక్ష్మణ్, సత్యం, శేఖర్, దుర్గయ్య ,రంగరాజు, షరీఫ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ చిక్క కృష్ణ అన్నారు. గావ్ చలో గర్ చలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కప్రాయ పల్లి గ్రామంలో బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జెండా



ఆవిష్కరణ చేశారు. గ్రామంలోని వాడలను తిరిగి చెరువులను దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి, గావ్ చలో గర్ చలో మండల కన్వీనర్ నోముల గణేష్ , గ్రామ భూత్ అధ్యక్షుడు మక్తల వెంకటస్వామి , నాయకులు మేకల రవీందర్ రెడ్డి గంగాదేవి జంగయ్య, మక్తల లంబోధర్, గంగదేవి సుభాష్, బాల గణేష్, తదితరులు పాల్గొన్నారు .



# వైలెన్స్ పూనకాలే- నాని

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ హిట్: ది 3rd కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ అవతార్ లో కనిపించనున్నారు. ఈ సినిమా గ్లింప్స్, టీజర్, పాటలు, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు. HIT: ది 3rd కేస్ మే 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ వైజాగ్ సంగమ్ థియేటర్ లో భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో లాంచ్ చేశారు. అనంతరం హైదరాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. పొద్దున్న వైజాగ్ లో ట్రైలర్ లాంచ్ చేసాం. ట్రైలర్ రిలీజ్ అయినప్పటి నుంచి నా ఫోన్ మెసేజ్ లతో ఫుల్ అయింది. ట్రైలర్ కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ ఇది. చాలా ఆనందాన్నిచ్చింది. గత కొన్ని రోజులుగా మా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. ఈ మధ్యకాలంలో లాస్ట్ మినిట్ లో ట్రైలర్స్ ఇస్తున్నారు. ఇంతకుముందు 20 రోజులు ముందు ట్రైలర్ వచ్చేది. ఆ నోస్టాల్జిజియా ఫీలింగ్ మళ్లీ ఇద్దామని ట్రైలర్ ని ముందుగానే రిలీజ్ చేసాము. ట్రైలర్ కోసం టీం అంత డే అండ్ నైట్ పనిచేసింది. ట్రైలర్ కి వస్తున్న రెస్పాన్స్ కారణం శైలేష్ అండ్ టీం. వారందరికీ థాంక్యూ'అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. ట్రైలర్ చూశారు. యూనిక్ గా క్రియేట్ చేసాము. నాతో కలిసి ఈ సినిమా చేసిన నా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్' అన్నారు.



## అరుంధతి, అమ్మోరు లాంటి

# సినిమా 'ఓదెల 2'

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి. మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్. సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు శర్వా చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. హీరో శర్వా మాట్లాడుతూ.. కొన్ని కొన్ని సినిమాలు ప్లాన్ చేయాల్సిన అవసరం లేదు. ఆ మంచి వాటంత అదే జరిగిపోతుంది. ఓదెల 2 టీజర్ చూడగానే అరుంధతి, అమ్మోరు సినిమాలు చూసిన ఫీలింగ్ వచ్చింది. ఏదో మ్యాజిక్ జరగబోతుందనే ఫీలింగ్ నాకుంది. సంపత్ నందితో ఏడాదిగా ట్రావెల్ చేస్తున్నాను ఆయన ఒక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు సినిమాలు చేశారంటే మామూలు విషయం కాదు. తమన్నాని హీరోయిన్ అని పిలవడం నాకు ఇష్టం లేదు తను వండర్‌ఫుల్ ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా హీరోయిన్ గా ఉండడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమాకి ఎలా అయితే ఆడియన్స్ వెయిట్ చేస్తారో ఈ సినిమా కోసం ఆడియన్స్ అంతా ఈగర్ గా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ఓపెనింగ్స్ అదిరిపోతాయని ఎందుకో నాకు స్ట్రాంగ్ ఫీలింగ్. కొన్ని సినిమాలుకి ఆడియన్స్ డెఫినెట్‌గా చూడాలని ముందే ఫిక్స్ అయిపోతున్నారు.

ఓదెల 2 కూడా అలాంటి సినిమానే. ఈ సినిమాకి నేను వెళ్తాను. ఆడియన్స్ కూడా వెళ్దామని ఫిక్స్ అయ్యారని నమ్ముతున్నాను. మధుకి టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. ఈ సినిమా టీజర్ చూడగానే నాకు నచ్చింది సౌందర్ రాజన్ విజువల్స్. మంచి సినిమా చేశారు. బ్లాక్ బస్టర్ కొట్టాలి. ఈ సమ్మర్ కి ఇదే బ్లాక్ బస్టర్ అవుతుందని నా నమ్మకం. విష్ యు ఆల్ ది బెస్ట్'అన్నారు.



# ఏప్రిల్ 18న థియేటర్స్‌లో డిఫరెంట్

వండర్ బ్రదర్స్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్ లో జి. ఎన్.నాష్, అజీజ చీమరువ, ప్రట్టీ జో, సన, రోబర్ట్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం లిడిఫరెంట్‌లి. ఎన్.ఎస్.వి.డి శంకరరావు నిర్మాతగా డ్రాగన్ (ఉదయ భాస్కర్) దర్శకత్వంలో లియోన్ ఆర్ భాస్కర్ కెమెరామెన్‌గా చేస్తున్నా ఈ సినిమాకు నిహల్ సంగీతం అందించారు. అందరూ మంచి టెక్నీషియన్స్ వర్క్ చేసిన బెస్ట్ ఫిలిం ఇది.

ఈ సినిమా ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుంది, ఒక సస్పెన్స్ థ్రిల్లర్ జోనల్ లో ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. ఇంటర్నేషనల్ స్టాండెడ్స్ తో, సూపర్బ్ విజువల్స్ ఈ మూవీ ఉంటుందని ట్రైలర్ చేస్తుంటే తెలుస్తోంది.

తెలుగు నిర్మాత ఎన్.ఎస్.వి.డి శంకర్రావు చేసిన ఈ హాలీవుడ్ చిత్రం డిఫరెంట్. మంచి సినిమాలు చెయ్యాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చెయ్యడం జరిగింది.



## "భరత్ అనే నేను"

# రీ రిలీజ్

రాజకీయాలు ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? అన్న సందేశాన్ని ఆవిష్కరిస్తూ, దానికి చక్కటి ఫ్యామిలీ డ్రామా, ప్రేమ, వినోదం వాటి అంశాలను మేళవించి రూపొందించిన "భరత్ అనే నేను" చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో వేరుగా చెప్పనక్కరలేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేయగా, అందాల భామ కైరా అద్వాణీ జోడీగా నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం 2018 ఏప్రిల్ 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. సరిగ్గా ఏడేళ్ల కిందట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా రీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఉదయం గం.11-11 నిమి. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేస్తున్నారు. కాగా ఈ రీ రిలీజ్ లో కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రేక్షకుల, అభిమానుల ఆదరణను చూరగొంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మహేష్ బాబు తన నటనలోని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. నేటి రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటోంది, ఎలాంటి రాజకీయ నాయకుల వల్ల వ్యవస్థ ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది అన్న అంశాలను అన్ని తరగతుల ప్రేక్షకులకు అర్థమయ్యేలా చూపించారు. సినిమా ఆద్యంతం అందులో లీనమయ్యేలా చేస్తుంది.



## ఆసక్తిని పెంచుతున్న శంబాలా మేకింగ్ వీడియో

హీరో ఆది సాయి కుమార్ కెరీర్ డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతోంది. ప్రతి సినిమాలో వైవిధ్యం చూపిస్తూ దూసుకుపోతున్న ఈ హీరో ప్రస్తుతం ఆడియెన్స్‌ను నూతన ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా చేస్తున్నారు. ఆ సినిమానే శంబాలా. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు ఆది సాయి కుమార్. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు 'ఏ-యాడ్ ఇన్‌ఫినిటిమ్' ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఖర్చులకు ఎక్కడా రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతున్న దర్శకనిర్మాతలు.. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పటికే శంబాల మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మొదలుకొని.. వరుసగా వస్తున్న అన్ని అప్ డేట్స్ సినిమాపై అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా శంబాలా మేకింగ్ వీడియో వదిలారు మేకర్స్. టీజర్ లోడింగ్ అంటూ వదిలిన ఈ వీడియోలో సినిమా కోసం చిత్రయూనిట్ ఏ రేంజ్ లో కష్టపడుతోందో చూపిస్తూ ఆసక్తిరేకెత్తించారు.

# అగ్లీ స్టోరీ నుంచి మరో మెలోడీ

నందు, అవికా గోర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న మూవీ 'అగ్లీ స్టోరీ'. తాజాగా ఈ సినిమా నుంచి 'హే ప్రియతమా' అనే సాంగ్ రిలీజ్ అయ్యింది. ఇక ఈ "హే ప్రియతమా" సాంగ్ ఒక రొమాంటిక్ మెలోడీ. ఇది హృదయాన్ని తాకే ఎమోషన్స్‌తో నిండి ఉంది. శ్రవణ్ భరద్వాజ్ మ్యూజిక్ ఈ పాటకి ఫ్రెష్ ఫీల్ ఇచ్చింది. కాల భైరవ సింగింగ్ స్టైల్, అతని వాయిస్‌లోని డెప్త్ ఈ సాంగ్‌ని మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. భాస్కరభట్ల రాసిన లిరిక్స్ సింపుల్‌గా ఉంటూనే లవ్‌లోని ఎమోషన్స్‌ని పర్ఫెక్ట్‌గా క్యాప్చర్ చేశాయి. "ప్రియతమా" అనే పదం చుట్టూ తిరిగే ఈ లిరిక్స్ యూత్‌కి కనెక్ట్ అవుతాయి. విజువల్స్‌లో శ్రీ సాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ అద్భుతం. నందు, అవికా గోర్ జోడీ మధ్య కెమిస్ట్రీ సాంగ్‌కి లైఫ్ ఇచ్చింది. ఈశ్వర్ పెంటి కొరియోగ్రఫీ రొమాంటిక్ మూడ్‌ని మరింత ఎన్‌హాన్స్ చేసింది. రికార్డింగ్ క్వాలిటీ టాప్ నాచ్, ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని విన్నా, స్పీకర్స్‌లో విన్నా సౌండ్ క్లారిటీ సూపర్బ్ గా ఉందనే చెప్పాలి. టోటల్‌గా చెప్పాలంటే, "హే ప్రియతమా" ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్.



ఇక ఈ సినిమాలో శివాజీరాజా, రవితేజ మహదాస్యం, ప్రజ్ఞ లాంటి టాలెంటెడ్ కాస్ట్ నటిస్తున్నారు. రియా జియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జె.ఎస్. సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రణవ స్వరూప్ అందించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com